విద్యా, వైద్య రంగాలకు ప్రాధాన్యం

● బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు ఎస్.రాజేందర్‌రెడ్డి


బీఆర్ఎస్‌లో చేరుతున్న ధన్వాడ నాయకులు

నారాయణపేట రూరల్: విద్యా, వైద్య రంగాలకు తగిన ప్రాధాన్యత ఇచ్చి గతంలో ఎన్నడూ లేనివిధంగా అభివృద్ధి చేశామని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డి అన్నారు. ధన్వాడ జెడ్పీటీసీ విమలభర్త అంజియాదవ్‌తో పాటు బీజేపీకి చెందిన ఆయన అనుచరులు మంగళవారం స్థానిక క్యాంప్ కార్యాయలంలో ఎస్ఆర్ రెడ్డిని కలిసి పార్టీలో చేరికపై చర్చించారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యే చేపట్టిన అభివృద్ధిని చూసి గులాబీ పార్టీలో చేరాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. ధన్వాడ మండలం చెర్లపల్లికి చెందిన 85 మందికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఎస్ఆర్‌రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తర్వాత బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో జిల్లాలో వివిధ అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు చేశామన్నారు. గడిచిన యాభై ఏండ్లలో జరగని అభివృద్ధి ఏడేళ్లలో చేసి చూయించామన్నారు. పాలమూరు– రంగారెడ్డి పథకం ద్వారా త్వరలో జిల్లాకు సాగునీరు అందించి రైతుల మోహంలో ఆనందాన్ని చూయిస్తామన్నారు. జిల్లాలో జరుగుతున్న అభివృద్ధికి ఆకర్షితులై వివిధ పార్టీల నుంచి బీఆర్ఎస్‌లో చేరుతున్నారని చెప్పారు. మరోసారి రాష్ట్రంలో అధికారంలోకి వస్తామని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు గందె చంద్రకాంత్, సుదర్శన్‌రెడ్డి, ధన్వాడ నాయకులు వెంకట్‌రెడ్డి, వాహిద్, మురళీధర్‌రెడ్డి, సంపత్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

క్లుప్తంగా

డిప్యూటీ తహసీల్దార్‌కు వీడ్కోలు



ఊట్కూరు: మండలంలోని తహసీల్దార్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న తిరుపతయ్యకు మంగళవారం ఘనంగా వీడ్కోలు పలికారు. రెండు సంవత్సరాలుగా ఇక్కడే డిప్యూటీ తహసీల్దార్‌గా విధులు నిర్వహిస్తుండగా ఆయన తహసీల్దార్‌గా పదోన్నతి రావడంతో నల్గొండ జిల్లాకు బదిలీపై వెళ్లారు. ఈయనకు కార్యాలయ సిబ్బంది, ప్రజాప్రతినిధులు శాలువా, పూలమాలతో సన్మానించారు. కార్యక్రమంలో సర్పంచ్ సూర్యప్రకాష్‌రెడ్డి, తహసీల్దార్ సతీష్‌కుమార్, కో–ఆప్షన్ మెంబర్ అబ్దుల్ రహమాన్, ఆర్ఐ రాఘవేందర్‌రెడ్డి, వెంకటేష్, విండో డైరెక్టర్ లక్ష్మారెడ్డి, భీంరావు తదితరులు పాల్గొన్నారు.

అర్హులకు దళితబంధు ఇవ్వాలి



నారాయణపేట: ప్రభుత్వం అమలు చేస్తున్న దళితబంధు పథకంలో అర్హులకు దళితబంధు ఇవ్వాలని సీపీఐ ఎంఎల్ ప్రజాంధా టౌన్ కార్యదర్శి నారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. మంగళవారం మండలంలోని పేరపళ్ల గ్రామానికి చెందిన దళితులతో కలిసి కలెక్టర్ కోయ శ్రీహర్షకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లాలో ఎక్కడ అసలైన దళితులకు దళితబంధు లబ్ధిదారులను ఎంపిక చేయకపోవడం దారుణమన్నారు. ప్రభుత్వం అమలుచేస్తున్న ఈ పథకాన్ని అర్హులందరికీ ఇవ్వాలని కోరారు.

పీఆర్టీయూ సభ్యత్వ నమోదు ప్రారంభం



ఊట్కూరు: పీఆర్టీయూ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. ఊట్కూరు, కొందూరు, పెద్దపొర్ల, చిన్నపొర్ల, ఎడివెల్లి తదితర గ్రామాల్లో పీఆర్టీయూ సభ్యత్వాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షుడు లక్ష్మారెడ్డి, మండల అధ్యక్షుడు శ్రీనివాస్, అసోసియేట్ అధ్యక్షుడు అనిల్, నాయకులు సత్యపాల్, ఆనంద్, గోవర్దన్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరికలు..

మక్తల్: బీకేఆర్ ఫౌండేషన్ చైర్మన్ బాలకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం హైదరాబాద్‌లో గాంధీభవన్‌లోని టీపీసీసీ రేవంత్‌రెడ్డి సమక్షంలో చేరారు. వారికి రేవంత్‌రెడ్డి కండువాలు వేసి పార్టీలో ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో మక్తల్ మాజీ జెడ్పీటీసీ లక్ష్మారెడ్డి, మాజీ ఎంపీపీ గడ్డంపల్లి హన్మంతు, రవికుమార్‌యాదవ్, మాగనూర్ మాజీ ఎంపీపీ శ్రీనివాస్‌రెడ్డి, గవినోళ్ల గోపాల్‌రెడ్డి, మాజీ సర్పంచ్ సూర్యనారాయణ, పారేవుల విష్ణువర్ధన్‌రెడ్డి, బాల్‌రాంరెడ్డి, సర్పంచ్ రాజు, ఉపసర్పంచ్ చెన్నకేశవరెడ్డి, ఒబ్లాపూర్ గ్రామ ఉపసర్పంచ్ వెంకటేష్, భీమయ్యగౌడ్, వెంకటప్ప, రాఘవేందర్ పాటు వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పార్టీలో చేరారు. వారికి టీపీసీసీ రేవంత్‌రెడ్డి కండువా కప్పిపార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం బీకేఆర్ ఫౌండేషన్ చైర్మన్ బాలకృష్ణారెడ్డి రేవంత్‌రెడ్డిని పుష్పగుచ్ఛం అందజేసి శాలువా, పూలమాలతో సన్మానించారు.

కమ్యూనిటీ హాల్‌కు స్థలం కేటాయించాలని వినతి


ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేస్తున్న సభ్యులు

నారాయణపేట: జిల్లా కేంద్రంలో మోచి ఎస్సీషెడ్యూల్ కులసంఘం కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రెండు ఎకరాల ప్రభుత్వస్థలం కేటాయించాలని కోరుతూ మంగళవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డికి సంఘం సభ్యులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణ, ఎల్లెరి మాట్లాడుతూ.. జిల్లాలో 295 కుటుంబాలకు పైగా మోచి కులానికి చెందిన వారు ఉన్నారన్నారు. సభలు, సమావేశాలు తదితర కార్యక్రమాలను నిర్వహించుకునేందుకు కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రెండుఎకరాల ప్రభుత్వస్థలం కేటాయించాలని ఎమ్మెల్యేను కోరారు. ఇందుకు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు. కార్యక్రమంలో శివ, శరణప్ప, చంద్రశేఖర్, ఎల్లెరి సైదప్ప, సూర్యకాంత్ తదితరులు పాల్గొన్నారు.

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి


విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న వైద్యసిబ్బంది

కోస్గి: ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ముశ్రీఫా పల్లెవైద్యశాల వైద్యుడు నర్సింహారెడ్డి సూచించారు. ఈ సందర్భంగా మంగళవారం గ్రామంలోని జెడ్పీ ఉన్నతపాఠశాల విద్యార్థులు 'సూక్ష్మ జీవులతో కలిగే వ్యాధులు.. నివారణ' అనే పాఠ్యాంశ బోధనకు సంబంధించి ప్రత్యేక అవగాహనకోసం పల్లె దవఖానాను సందర్శించారు. ఈ సందర్భంగా సూక్ష్మజీవులతో కలిగే వ్యాధులు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వైద్యులు విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో పాఠశాల సైన్స్ ఉపాధ్యాయుడు మల్లేశంతోపాటు విద్యార్థులు పాల్గొన్నారు.

ముదిరాజ్‌ల బహిరంగసభకు తరలిన నాయకులు


సభకు బయలు దేరి వెళ్తున్న నాయకులు

కృష్ణా: మండలంలోని చందాపూర్‌లో నిర్వహిస్తున్న ముదిరాజ్‌ల బహిరంగ సభకు మంగళవారం మండలంలోని టైరోడ్డునుంచి ఆ సంఘం నాయకులు ద్విచక్రవాహనాలతో ర్యాలీగా బయలు దేరివెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో అన్నిపార్టీలు తమ ముదిరాజ్‌లకు సముచిత స్థానమిచ్చి గౌరవించాలనే డిమాండ్‌తో బహిరంగ సభను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కృష్ణా, గుడెబల్లూర్, హిందుపూర్, కున్సి తదితర గ్రామాలకు చెందిన నాయకులు పాల్గొన్నారు.

సర్వశిక్ష ఉద్యోగుల వినూత్న నిరసన


బోనాలతో ర్యాలీ చేస్తున్న సమగ్రశిక్ష ఉద్యోగులు

నారాయణపేట రూరల్ : సమగ్రశిక్ష ఉద్యోగులు ఎనిమిదో రోజూ నిరసన కొనసాగించారు. జిల్లా కేంద్రంలోని వివేకానంద మున్సిపల్‌పార్క్ వద్ద మంగళవారం రిలేదీక్షలలో భాగంగా బోనాలతో మహిళా ఉద్యోగులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు నాగురావునామాజీ, పీ.శ్రీనివాసులు, పీఆర్టీయూ నాయకులు జనార్దన్‌రెడ్డి, డీటీఎఫ్ నాయకులు హైమావతి, సూర్యచంద్ర, ఏఎంఓ విద్యాసాగర్, సెక్టోరియల్ అధికారులు శ్రీనివాస్, నాగార్జున్‌రెడ్డి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సర్వశిక్ష ఉద్యోగులకు మినిమం టైం స్కేల్, ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. అనంతరం ప్లకార్డులు, బోనాలతో పట్టణ పురవీధుల గుండా ర్యాలీచేపట్టి శ్రీ గజలేశ్వరీ అమ్మవారి ఆలయంలో వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో జేఏసీ నాయకులు పావనిసింగ్, కరీష్మ, వనిత, రాజేశ్వరీ, నారాయణపవర్, కృష్ణారెడ్డి, ఎల్లాగౌడ్, ధర్మారెడ్డి, సురేష్, మధు, నవీన్, రవిప్రకాష్, ఆరీఫ్‌అహ్మద్, నాగేందర్ పాల్గొన్నారు.

ఆలయంలో ప్రత్యేక పూజలు


సర్జఖాన్‌పేటలో ఉట్టి కొడుతున్న యువకులు

నారాయణపేట: పట్టణంలోని నీలకంఠేశ్వరస్వామి ఆలయంలో మంగళవారం ప్రత్యేక పూజలు చేశారు. ఉత్సవాల్లో భాగంగా స్వామివారికి పంచామృతాభిషేకం, అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కుమార్ శివ, సత్యనారాయణ మిట్టె, ఆనంద్, భక్తులు పాల్గొన్నారు.

కోస్గి: శ్రావణమాస ముగింపు వేడుకలను కురిహిణిశెట్టి (జాండ్ర సంఘం) ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని నీలకంఠస్వామి ఆలయం వద్ద పెరుగువసంతాలతో ఉట్టికొట్టే కార్యక్రమం నిర్వహించారు. అలాగే సర్జఖాన్‌పేటలో శ్రావణమాస ముగింపు సందర్భంగా యువకులు ఉట్టికొట్టె కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు, యువకులు పాల్గొన్నారు.

అర్హులకు గొర్రెలు పంపిణీ చేయాలి

మరికల్: గొర్రెల యూనిట్లకోసం దరఖాస్తు చేసుకున్న అర్హులకు వెంటనే వాటిని పంపిణీచేయాలని గొర్రెల కాపర సంఘం నాయకులు కృష్ణయ్య, మల్లయ్య అన్నారు. మంగళవారం వారు విలేకరులతో మాట్లాడుతూ.. మొదటి విడతలో వచ్చినంత త్వరగా ప్రభుత్వం రెండోవిడతలో గొర్రెల యూనిట్లను పంపిణీ చేయకపోవడంతో గొల్ల, కుర్వయాదవ కాపరులు ఆందోళనలో ఉన్నారని గుర్తుచేశారు. ఒక యూనిట్‌కు రూ. 44వేలు కట్టి ఎదురుచూడాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. అధికారులు వెంటనే స్పందించి రెండో విడతగొర్రెల పంపిణీ కార్యక్రమం వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు.

బీఆర్ఎస్‌లో చేరిక..

ధన్వాడ: మండల జెడ్పీటీసీ విమలభర్త బీజేవెఎం జిల్లా నాయకులు అంజియాదవ్ మంగళవారం ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. త్వరలో జెడ్పీటీసీ విమల కూడా చేరుతారని ప్రచారం కొనసాగుతుంది. గత కొన్నిరోజులుగా బీజేపీకి దూరం ఉంటున్న అంజియాదవ్‌ను తమపార్టీనుంచి సస్పెండ్ చేశామని బీజేపీ మండల అధ్యక్షుడు మాకం సురేందర్ తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పార్టీలో ఎలాంటి కార్యక్రమంలో పాల్గొనకుండా ఉంటున్నందుకు ఆయనను సస్పెండ్ చేశామన్నారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు ఉమేష్, గోవర్దన్‌గౌడ్, రాంచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

చలో హైదరాబాద్‌ను విజయవంతం చేయండి

నారాయణపేట: మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బుధవారం చేపట్టిన చలో హైదరాబాద్‌ను విజయవంతం చేయాలని కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి వెంకటయ్య, జిల్లా నాయకులు రవికుమార్ మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. తొమ్మిది నెలలనుంచి కార్మికుల బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని, కేసీఆర్ అసెంబ్లీ సాక్షిగా ప్రకటించిన రూ. 2వేల వేతనం 14నెలలవుతుందని, బిల్లులు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

ఎస్‌జీఎఫ్ క్రీడా పోటీలు ప్రారంభం


ఎస్‌జీఎఫ్ పోటీలను ప్రారంభిస్తున్న ప్రజాప్రతినిధులు

నర్వ: క్రీడలతో విద్యార్థులు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించొచ్చని మండల వైస్ ఎంపీపీ వీణావతి అన్నారు. మంగళవారం స్థానిక ఉన్నతపాఠశాలలో నిర్వహించిన ఎస్‌జీఎఫ్ క్రీడా పోటీలను ప్రారంభించి మాట్లాడారు. క్రీడల్లో విద్యార్థులు రాణిస్తే క్రీడా కోటాలో ఉద్యోగాలు సాధించొచ్చన్నారు. అనంతరం జరిగిన క్రీడా పోటీల్లో ఖోఖో, కబడ్డీ, వాలిబాల్ పోటీల్లో గెలుపొందిన విజేతలను జిల్లాస్థాయి పోటీలకు అర్హత సాధిస్తారన్నారు. కార్యక్రమంలో హెచ్ఎం రాజేష్ కుమార్, ఎస్ఎంసీ చైర్మన్ రఫీక్, సభ్యులు మధుబాబు, తిరుపతిరెడ్డి, చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

వేడుకలు మతసామరస్యంగా జరుపుకోవాలి



మాట్లాడుతున్న డీఎస్పీ సత్యనారాయణ

నారాయణపేట రూరల్: కుల, మతాలకు అతీతంగా అన్ని రకాల పండుగలు, వేడుకలు జరుపుకోవాలని డీఎస్పీ సత్యనారాయణ అన్నారు. వినాయక చవితి, మిలాద్ ఉన్ నబీ సందర్భంగా మంగళవారం స్థానిక పీఎస్‌లో అన్ని మత పెద్దలు, గణేష్ ఉత్సవ మండప నిర్వాహకులు, వీహెచ్‌పీ, ఆర్ఎస్ఎస్‌తో పాటు వివిధ పార్టీల నాయకులతో కలిసి పోలీసులు శాంతి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడారు. ఉత్సవాల నిర్వహణలో భేదాభిప్రాయాలు లేకుండా ఒకరినొకరు సహకరించుకోవాలని అన్నారు. వినాయక ఉత్సవాల్లో భాగంగా నిర్వాహకులు అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, అవసరమైన నిబంధనలు తప్పకుండా పాఠించాలన్నారు. ఆన్‌లైన్‌లో విగ్రహ ప్రతిష్ఠాపన అనుమతి తీసుకోవాలన్నారు. రోడ్లపై వాహనదారులకు ఇబ్బందులు కల్గించకుండా విగ్రహాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. మండప ఇన్‌చార్జులతో పాటు పర్యవేక్షణకు బృందంలోని సభ్యులు బాధ్యత తీసుకోవాలన్నారు. సీసీ కెమరాల ఏర్పాటు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, మైక్ ద్వారా ఇతరులకు ఇబ్బంది కలుగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎవరైనా అల్లర్లు సృష్టిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. సీఐ రవిబాబు, ఎస్ఐలు జయప్రసాద్, విజయ్‌కుమార్, బద్రినాథ్ పాల్గొన్నారు.

కోస్గి: వినాయక చవితి ఉత్సవాలను పురస్కరించుకొని ప్రజలు ఎలాంటి బేదాభిప్రాయాలు లేకుండా పండుగలను శాంతియుతంగా నిర్వహించుకోవాలని సీఐ జనార్దన్ గౌడ్ సూచించారు. మంగళవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో నిర్వాహకులు, ప్రజాప్రతినిధులు, ముస్లీం మతపెద్దలు, పట్టణ ప్రజలతో శాంతిసమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. పట్టణంతోపాటు మండల పరిధిలోని గ్రామాల్లో గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటుచేసే గణేష్ మంటపాల వివరాలను పోలీస్‌స్టేషన్‌లో నమోదుచేసుకోవాలని ఆయన సూచించారు. ఎస్సైలు శ్రీనివాసులు, నరేష్ తోపాటు హైందవ సంఘాల ప్రతినిధులు, ముస్లీం సంఘం నేతలు పాల్గొన్నారు.

మద్దూరు: పండుగలను శాంతియుత వాతావరణంలో కలిసిమెలిసి నిర్వహించుకోవాలని ఎస్ఐ శీనయ్య తెలిపారు. గణేష్ ఉత్సవాలను పురస్కరించుకొని మంగళవారం స్థానిక పోలీస్‌స్టేషన్ ఆవరణలో ముస్లిం, హిందు మతపెద్దలు, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులతో శాంతిసమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ.. 18నుంచి ప్రారంభంకానున్న గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని మండల నిర్వహకులు పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఎంపీటీసీ వెంకటయ్య, వెంకట్‌రాములుగౌడ్, షేక్ అహ్మద్, హబీబ్, ఫీర్ అహ్మద్, రామకృష్ణ, నర్సింహారెడ్డి, కృష్ణారెడ్డి, శంషోద్దీన్ పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదింపజేయాలి


నారాయణపేటలో దీక్షలో పాల్గొన్న నాయకులు

నారాయణపేట: పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదింపజేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం ఎంఆర్‌పీఎస్, ఎంఎస్‌పీ, వీహెచ్‌పీఎస్‌ల ఆధ్వర్యంలో మున్సిపల్‌పార్క్ వద్ద దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎంఎస్‌పీ జిల్లా ఇన్‌చార్జి నర్సింహ, ఎంఆర్‌పీఎస్ జిల్లా ఇన్‌చార్జి కర్రెప్ప, వీహెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడు అజీజ్‌కన్ మాట్లాడుతూ.. ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ సామాజిక న్యాయ నినాదాన్ని రక్షించుకునేందుకు ఐక్య ఉద్యమాన్ని కొనసాగిద్దామన్నారు. ఈ నెల 18 నుంచి 22 వరకు జరిగే ప్రత్యేక పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టి ఆమోదించాల్సిన నైతిక బాధ్యత బీజేపీపై ఉందన్నారు. ఆయా సంఘాల నాయకులు రవి, జావీద్, గోపాలకృష్ణ, రంగప్ప, బాలు, నర్సింహులు పాల్గొన్నారు.

దామరగిద్ద: ఎస్సీ వర్గీకరణ చేపడితేనే మాదిగలకు సామాజిక న్యాయం జరుగుతుందని ఎమ్మార్పీఎస్ దండోరా నాయకుడు నగేష్ మాదిగ అన్నారు. మంగళవారం మండలంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట రిలే దీక్షలు చేపట్టారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్ మమతకు అందజేశారు. ఆనంద్, ఈదప్ప, జీకే వెంకటప్ప, ఈ రప్ప, బస్సప్ప, నర్సప్ప, వెంకటప్ప, బాబు, గోవింద్ పాల్గొన్నారు.

నాయీబ్రాహ్మణులను గుర్తించాలి


మరికల్ నుంచి ఆత్మగౌరవ సభకు వెళ్తున్న నాయీ బ్రాహ్మణ సంఘం నాయకులు

మరికల్: రాజకీయ పార్టీలు నాయీబ్రాహ్మణులను గుర్తించి తమ జనాభా అధికంగా ఉన్న దగ్గర అసెంబ్లీ టికెట్లు ఇచ్చి వారి గెలుపునకు కృషిచేయాలని నాయీబ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షుడు అశోక్‌కుమార్ అన్నారు. మంగళవారం హైదరాబాద్‌లో జరుగుతున్న ఆత్మగౌరవ సభకు జిల్లా నుంచి 25 వాహనాల్లో తరలివెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మరికల్‌లో మాట్లాడుతూ వివిధ రాజకీయ పార్టీలలో చురుకుగా పనిచేస్తున్న తమను గుర్తించడం లేదన్నారు. ఏళ్ల తరబడి సేవ చేయించుకుంటున్నారే తప్ప నాయీబ్రాహ్మణులను రాజకీయంగా ఎదగనీయడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. వచ్చే ఎన్నికల్లో నాయిబ్రాహ్మణులకు 5 అసెంబ్లీ, 2 ఎంపీ సీట్లను కేటాయించాలని డిమాండ్ చేశారు. లేదంటే ఐకమత్యంతో రాజకీయ పార్టీలకు గుణపాఠం చెబుతామన్నారు. శేఖర్, రఘు, గోపాల్, రాము, రవి, నాగరాజు, శివ, వేణు, రాయుడు, వెంకటేష్, కృష్ణ, నర్సింహులు పాల్గొన్నారు.

ఊట్కూరు: ప్రభుత్వం నాయీబ్రాహ్మణుల సమస్యలను పరిష్కరించాలని సంఘం మండల అధ్యక్షుడు తారాకృష్ణ కోరారు. మంగళవారం హైదరాబాద్ రవీంద్రభారతిలో ఏర్పాటుచేసిన ఆత్మగౌరవ మహాసభకు ప్రత్యేక వాహనాలలో తరలి వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నాయీబ్రాహ్మణులు సామాజికంగా, ఆర్థికంగా వెనకబడి ఉన్నారని వారిని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో పవన్, రవి, లక్ష్మన్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

రెండోరోజూ అంగన్‌వాడీల సమ్మె


నారాయణపేటలో మాట్లాడుతున్న బాల్‌రాం


కోస్గిలో సమ్మెలో నినాదాలు చేస్తున్న అంగన్‌వాడీ ఉద్యోగులు

నారాయణపేట: తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ అంగన్‌వాడీలు చేపట్టిన సమ్మె మంగళవారానికి రెండో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా హెల్పర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షుడు వెంకట్రామరెడ్డి, సీఐటీయూ జిల్లా కార్యదర్శి బాల్‌రాం మాట్లాడుతూ.. అంగన్‌వాడీలు సమ్మెలో ఉంటె ప్రభుత్వం మూసీ ఉన్న అంగన్‌వాడీ కేంద్రాలపై దాడి చేయడం తగదన్నారు. ప్రభుత్వం ఎన్ని నిర్బంధాలు ప్రయోగించిన అంగన్‌వాడీలు సమ్మె నుంచి వెనక్కి తగ్గేదేలేదన్నారు. సమ్మెలో ఆ యూనియన్ నాయకులు హారిక, పద్మ, శారద, సువర్ణ, అనంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

కోస్గి: అంగన్‌వాడీలను పర్మినెంట్ చేయడంతోపాటు వేతనం రూ.26వేలు ఇవ్వాలని ఇతర డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ అంగన్‌వాడీలు సమ్మెకు దిగారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయాల ఆవరణలో ధర్నా నిర్వహించారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఎంపీడీఓ కాళప్పకు అందజేశారు. కార్యక్రమంలో ఆయా మండలాల పరిధిలోని అంగన్‌వాడీలు తదితరులు పాల్గొన్నారు.


మక్తల్‌లో ..

దామరగిద్ద: అంగన్‌వాడీలకు కనీస వేతనం అమలుచేసి ఉద్యోగభద్రత కల్పించాలని మండల వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గోపాల్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట సమ్మె చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కనీస వేతనం రూ. 26 వేలందించాలని పీఎఫ్, ఈఎస్ఐ కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వసంతబాయి, స్వరాజ్యలక్ష్మి, లక్ష్మమ్మ, అమృత, నాగజ్యోతి, అమరావతి, సంతోష, అలివేలు, ప్రమీల, అంజిలమ్మ, భారతి, పాల్గొన్నారు.

మక్తల్: అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలని మంగళవారం పట్టణంలో ఐసీడీఎస్ కార్యాలయం ఎదుట సమ్మె నిర్వహించారు. ఈ మేరకు మండలం కన్వీనర్ గోవిందరాజు మాట్లాడుతూ.. అంగన్‌వాడీలకు ఉద్యోగభద్రత కల్పించి ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యాలు కల్పించాలన్నారు. కార్యక్రమంలో అధ్యక్షుడు రాజు, విజయలక్ష్మి, జమున, రాధిక, శ్రీలత, సుకన్య, సునీత, సురేఖ, మల్లమ్మ, భాగ్యమ్మ, లింగమ్మ, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల తనిఖీ

మద్దూరు: ఆయా ప్రాజెక్ట్ పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాలను కమిషనరేట్ హైదరాబాద్ సీడీపీఓ విజయజ్యోతి, సీడీపీఓ రోజా పలు అంగన్‌వాడీ కేంద్రాలను మంగళవారం తనఖీ చేశారు. మండలంలోని మద్దేల్‌బీడు, క్యాతన్‌పల్లి, మద్దూరు మండలంలోని ఖాజీపూర్, మద్దూరు అంగన్‌వాడీ కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ గ్రామాల్లో అంగన్‌వాడీలకు తాళం వేయడంతో అక్కడున్న పంచాయతీ కార్యదర్శులకు పౌష్టికాహారాన్ని అప్పగించారు. అంగన్‌వాడీలు వారి సమస్యల పరిష్కారం కోసం సమ్మె చేపట్టడంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తనఖీచేస్తున్నట్లు తెలిపారు. ఈ తనిఖీలు చేపడుతున్నట్లు అంగన్‌వాడీలకు తెలియడంతో మద్దూరులో అంగన్‌వాడీ కేంద్రాలు తనిఖీచేస్తున్న క్రమంలో వారు అధికారులతో వాగ్వివాదానికి దిగారు. దీంతో పోలీసుల సాయంతో తనిఖీచేసి పంచనామ నిర్వహించి అంగన్‌వాడీలను పంచాయతీ కార్యదర్శులకు అప్పగించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు తదితరులు పాల్గొన్నారు.


మద్దూరులో అంగన్‌వాడీని తనిఖీచేస్తున్న సీడీపీఓ